

# ప్రిద్దమైన - చీకటి.

చీకటి.

చిక్కటి చీకటి.

ఊరంతా తారు డబ్బాలో మునిగినట్టు దట్టంగా చీకటి.

కాంతం చుట్టూ పరుచుకున్న చీకటి.

చీకటి దారాలతో నేసిన దుప్పటిలా చుట్టూ కమ్ముకున్న చీకటి.

గదిలో చీకటి.

గదిలోపల కాంతాన్ని కబళిస్తున్న చీకటి.

కాంతం గుండెల్లో గూడు కట్టి వికృతంగా వికటించిన చీకటి.

# భైరవయ్య కథ




నూలుపోగైనా అచ్ఛాదనగా లేని కాంతం చుట్టూ నిశ్శబ్దంగా చీకటి.

సర్వీ పేడు విలయానికి, చిట్టిన కాంతం ఒంటి మీద ముద్దలు ముద్దలుగా కరుడుగట్టిన చీకటి.

మూడు రోజులుగా కడుపంతా ఆర్చుకుపోయిన చీకటి.

నా అన్న దిక్కులేని చీకటి.

వుంటానన్న ఒక్క దిక్కూ ప్రాణాలు కడగట్టి అనుపత్రి మంచం మీద సొమ్మసిల్లిన చీకటి.

కాంతి రేఖలలోనైనా కనుసైగ చెయ్యదన్న నిరాశ నిశ్శబ్దంగా రోధిస్తున్న చీకటి.

పురుటిలో సంధి కొట్టి అమ్మని దోచుకున్న చీకటి.

తన ఆనందానికి ఆనకట్టగా భావించి, అనాథాశ్రమంలోకి విసిరేసిన కన్న తండ్రిలా చీకటి.

అనాదరణ మధ్య, అవమానాల మధ్య, అర్ధాకలి మధ్య శరీరం మీద విజృంభించిన అతిశయంలా చీకటి.

కప్పుకున్న వస్త్ర పేలికల మీద తెరగబడుతున్న శరీరాన్ని ఆబగా తడుముతూ కళ్ళల్లోంచి దూకుతున్న వెకిలి ఆహ్వానాల చీకటి.

సానుభూతి ముసుగులిన ధరించి వెన్ను పూసల్లో చలి జ్వరం పుట్టించే మంచు హస్తంలా చీకటి.

ఆప్యాయతని ముఖాని కంటించుకుని, పెద్దరికాన్ని పూతలా తొడుక్కుని చిత్తరగా వాటేసుకునే కబంధ చీకటి.

"దిక్కేదిరా దేముడా" అన్న రోదనకి దిక్కు తోచని చీకటి.

దిక్కుమాలిన చీకటి.

ఇంతలో కాళరాత్రిని మరిపిస్తూ మెరిసిన చుట్టంలా చీకటి.

"నీ కోసం ఎంతని వెతికావని. మీ నాన్న అచూకీ పట్టుకునే సరికే తాతలు దిగొచ్చారనుకో. ఆఘాయిత్యం కాకపోతే కన్నపిల్లని కాటికి పంపినట్టు నిన్నిక్కడ పడేస్తాడా." అంటూ ఆప్యాయతని చిత్రంలా అల్లిన చీకటి.

"మేమందరం బతికుండగానే బతుకిలా బండలవుతూంటే వూరుకుంటామా" అంటూ చీకటిలోంచి నడిపించిన చీకటి.

"కుర్రాడు బుద్ధిమంతుడే అమ్మాయి. నీకు మేనమామ వరసవుతాడు. ఈడూ జోడూ చక్కగా వుంటుంది. అనాథలా వుండాల్సిన ఖర్మ నీకేమిటి. మహారాణిలా బతకవలసిన దానివి" అంటూ తలని ఒంపించిన చీకటి.

కారు మంటల్ని కళ్లల్లో కాంతి పుంజాలుగా గుప్పించిన చీకటి.

గుండెలో గుబురుగా ఆశరేపిన చీకటి.

చీకటి కాదు. వెలుగు కూడా వుంటుందని భ్రమింపచేసిన చీకటి.

మిగతా 98 పేజీలో



## పాఠం

ఐదవ తరగతి చరిత్ర ఉపాధ్యాయుడు పాఠం చెబుతూ నిద్రమత్తులో తూలుతున్న ఒక విద్యార్థిని నిలేసి

"మూడవ ప్రపంచయుద్ధం వస్తే ఏమౌతుందో చెప్పు?" అని గద్దించాడు.

పాఠం వినని విద్యార్థిని "చరిత్ర పుస్తకంలో మనకు మరో పాఠం పెరుగుతుంది కదా సార్!" అని వెంటనే జవాబిచ్చింది

'వివి'

## FORM iv

(See Rule 8)

| | | |
|---|---|---|
| Place of Publication | : | Hyderabad |
| Periodicity of Publication | : | Monthly |
| Printers Name | : | Bhogadi Venkata Rayudu |
| Whether citizen of India | : | Yes |
| Address | : | P.B. No 1824, Chikkadapally, Hyderabad-20 |
| Publisher's name | : | Bhogadi Venkata Rayudu |
| Whetehr citizen of India | : | Yes |
| Address | : | P.B.No 1824 Chikkadapally, Hyderabad. |
| Editor's Name | : | Datla Narayana Murthy Raju |
| Whether citizen of India | : | Yes |
| Address | : | P.B. No. 1824 Chikkadapally Hyderabad-20 |
| Names and addresses of individuals who own the News Papers and partners or shar e holders holding than one percent of the total capital | : | Bhogadi Venkata Rayudu |

I, Bhogadi Venkata Rayudu hereby diclare that the particulars given above are t rue to the best of my knowledge and belief.

Dated : 1st March 1989

Sd/-

Bhogadi Venkata Rayudu

Signature of Publisher

## చీకటి తరువాయి

"కుందనపు బొమ్మలాగుంది. తనది కానట్టు వదిలెయ్యడానికి అనాగరిక చీకటి.

అతిశయించిన చీకటి.

అహంకరించిన చీకటి.

అడ్డులేని అసభ్య చీకటి.

వెలుగు రేకలు ప్రవరించ వీలులేని చీకటి గదిలో కొడిగట్టిన ఒత్తిలా కాంతం.

ఆశలూ, మమతాంచల చిరుగాలులూ చొరపడే వీలులేని చీకటి గదిలో అహంకార కోరకు చిక్కి అవుడుకరిచిన కాంతం.

స్త్రీని దేవతగా పూజించే పవిత్ర నారతంలో ఆర్తనాదానికి కూడా నోచుకోని అడదైన కాంతం.

ఆత్మహత్యకి కూడా అవకాశం లేని కాంతం. ఆశలుడిగిన కాంతం.

ఒంటరైన కాంతం.

చీకట్లో కాంతం.

చీకటిని కప్పుకున్న కాంతం.

చీకటిని మింగుతున్న కాంతం.

ఆశలుడిగిన వేళ

నిస్పృహ ఆవహించిన వేళ

విలయంగా చీకటి నర్తిస్తున్న వేళ

భళ్ళుమని బద్ధలైన చీకటి.

వెలుగు రవ్వలు ఎగసి దుమికితే భస్మమైన చీకటి.

దిక్కు తోచక దిక్కు దిక్కులా పరుగు లెత్తిన చీకటి.

తలుపులు బద్ధలు కొట్టిన వెలుగు.

కాంతం గదిలో వెలుగు.

కాంతం కళ్లల్లో వెలుగు.

కాంతం గుండెల్లో ఉప్పొంగిన వెలుగు.

కాంతాన్ని పదిలంగా తిరిగ పొదువుకున్న వెలుగు.

కాంతం మేనిని నెత్తావిలా అల్లుకున్న వెలుగు.

చీకటిని చీల్చి కాంతాన్ని ముందుకు నడిపించిన వెలుగు.

అడ్డువచ్చిన చీకటి హస్తాలకి అరదండాలు తగిలించిన - వెలుగు. అద్భుతమైన వెలుగు.

కమ్మనైన వెలుగు.

కమనీయ స్మిత జ్యోత్స్న సరి సమానమైన వెలుగు

ఎన్నడూ మరి ఎన్నడూ చీకటిని దరి జేరనివ్వని జేగంట వెలుగు. వెలుగో వెలుగు.